తిరుపతి జిల్లాలో జనసేన యువనేత కిరణ్‌రాయల్ అరెస్టు ?

-పవన్ ముఖ్యఅనుచరుడిని పట్టుకెళ్ళిన నగరి పోలీసులు

తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్త : రాయలసీమజిల్లాల్లో జనసేన పార్టీ ముఖ్య యువనేత, క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్న తిరుపతికి చెందిన కిరణ్‌రాయల్‌ను శుక్రవారం రాత్రి పోలీసులు అనూహ్యంగా అరెస్టు చేశారు. మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, నగరి మునిసిపాలిటి కౌన్సిలర్ మాధవి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది. సినీరంగంలో నటుడు అయిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ముఖ్య అనుచరుడిగా, వీరాభిమానిగా కిరణ్‌రాయల్ నిలిచాడు. జనసేన పార్టీని బలోపేతం చేసుకునే దిశగా పవన్ అడుగులేస్తున్న సమయంలో కిరణ్‌రాయల్ కూడా రాజకీయంగా తనదైన శైలిలో అధికార వైసిపి నేతలైప,మంత్రులపై విరుచుకుపడుతున్నారు. తమ అధినేత పవన్‌కల్యాణ్‌పై నగరి వైసిపి ఎమ్మెల్యే, రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా ఘాటైన విమర్శలు, వ్యాఖ్యలు చేసిన ప్రతి సందర్భంలోనూ కిరణ్‌రాయల్ ప్రతిగా స్పందిస్తూ ఆరోపణలు చేస్తూ వచ్చాడు. తాజాగా శుక్రవారం ఉదయం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో వైసిపి నేతల భూకబ్జాలపై, అవినీతి అక్రమాలపై మూడురోజులు రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలకు పిలుపునివ్వడంతో శుక్రవారం రాత్రి నగరి పోలీసులు తిరుపతికి చేరుకుని ఇంట్లో ఉన్న కిరణ్‌రాయల్‌ను అదుపులోకి తీసుకున్నారు. కుటుంబసభ్యులను కూడా విస్మరించి వారికి కనీసం సమాచారం ఇవ్వకుండా పోలీసులమంటూ పట్టుకెళ్ళారని జనసేన నేతలు, కార్యకర్తలు, కిరణ్ కుటుంబసభ్యులు ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న జనసేన పార్టీ నేతలు తిరుపతి జిల్లా ఎస్‌పి కార్యాలయాన్ని, అనంతరం తిరుచానూరు పోలీసులను సంప్రదించారు. అయితే వీరెవరికీ సమాచారం లేకపోవడంతో నగరి పోలీసులు కిరణ్ రాయల్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విశాఖలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రధాని మోదీ పర్యటనలో కలిసిన సమయం లోనే పవన్ ముఖ్య అనుచరుడి అరెస్టు జరగడం విశేషం. కిరణ్ రాయల్ కుటుంబసభ్యులు, జనసేన పార్టీ నేతలు నగరి పోలీసు స్టేషన్‌కు వెళ్ళారు. కిరణ్‌రాయల్ అరెస్టు వెనుక కారణాలు మాత్రం స్పష్టం కావడం లేదు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

డిగ్రీలు పొందిన విద్యార్థులు...
దేశ సేవలో భాగస్వాములు కావాలి

రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్

గవర్నర్ నుండి డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులు

తిరుపతి (క్రీడ), నవంబర్ 11 ప్రభాతవార్త : డిగ్రీలు పొందిన విద్యార్థులు దేశ సేవలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ భిశ్వభూషన్ హరిచందన్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ 19, 20వ స్నాతకోత్సవం మహిళా విశ్వవిద్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ భారతదేశ ఉన్నత విద్యా వ్యవస్థ ప్రపంచంలో రెండవ అతి పెద్దదిగా ఉందని అత్యాధునికి పరిజ్ఞానం, అత్యంత నైపుణ్యం కలిగిన మానవ శక్తిని అందించడం మన లక్ష్యం కావాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయ కులపతి, రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరించందన్ అన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఉన్నత విద్యా సంస్థలు మెరుగైన విద్యా విజ్ఞానాన్ని అందించడానికి కృషి చేయాలని అన్నారు. పాఠ్య, పరిశోధనలు నిరంతరం జరగాలని అప్పుడే సమర్ధవంతమైన ఉన్నత విద్య రాణించగలుగుతుందని అన్నారు. ఉమ్మడి బోధన, వర్చువల్ లర్నింగ్, ఉపన్యాసాలు ద్వారా ప్రపంచవ్యాప్తంగా విద్యా సంస్థల మధ్య విజ్ఞానాన్ని పంచుకోవాలని అధ్యాపకులు కొత్త పద్ధతులలో బోదనలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహిళా విద్యార్థులను దేశ నిర్మాణ కర్తలుగా శిక్షణ ఇవ్వాలనే స్థాపించిన ఈ విశ్వ విద్యాలయం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకునే విధంగా ఉందని అన్నారు. ఎన్ఈపి 2020 విద్యార్థులలో సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి వంద శాతం బాలికలు పాఠశాలల్లో నమోదుకు అవకాశం వంటి చట్టాలు ఉన్నాయని అన్నారు. ఈ విశ్వవిద్యా లయం భారతీయ ఉన్నత విద్యా సంస్థలలో 24వ స్థానంలో నిలిచినందుకు 2021-22 ఫార్మసీ విభాగంలో 42వ ర్యాంకును సాధించినందుకు సంతోషంగా వుందన్నారు. ఇప్పటికే ఈ విశ్వవిద్యాలయం నుండి ఆరు వేల మందికి పైగా విద్యను అభ్యసించి ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థాయిలలో ఉన్నారనడానికి గర్వకారణంగా ఉందని అన్నారు. నేడు డిగ్రీ పట్టాలు అందుకున్న వారికి నా శుభాకాంక్షలని ఉన్నత విద్యను అభ్యసించి బాహ్య ప్రపంచంలోకి వెళుతున్న మీరు దేశ సేవలో స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో భాగస్వాములు కావాలని కోరుతున్నానని అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవం జరుపుకుంటున్న సమయంలో స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రదేశ్‌లో విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు విగ్రహాన్ని ఆవిష్కరించ నున్నారని అన్నారు. డాక్టరేట్ అందుకున్న డా. పద్మాజా రెడ్డి మాట్లాడుతూ నా స్వస్థలం కూచి పూడి గ్రామమని, 6 సంవత్సరాల వయస్సులోనే కూచిపూడి నేర్చుకుని 50 సంవత్సరాలుగా వంద దేశాలు పైగా 3000 కార్యక్రమాలు చేపట్టానని, ప్రణవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ సంస్థ ద్వారా వేలాది మందికి నాట్యంలో శిక్షణ అందించానని నేడు డాక్టరేట్ అందుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు. శాస్త్రీయ నాట్య రంగంలో పట్టుదలతో ఎన్నో సవాళ్ళను అధిగమించి జాతీయ అంతర్జాతీయ వేదికల మీద ప్రదర్శనలు ఇచ్చే అవకాశం లభించిందని అన్నారు. విద్యార్థులు అంతే పట్టుదలతో సమాజంలో, సమాజ సేవలో రాణించాలని కోరుకుంటున్నానని, నేడు పట్టాలు అందుకున్న వారికి శుభాకాంక్షలని అన్నారు. స్నాతకోత్సవం ప్రారంభ సమయంలో వైస్ చాన్సలర్ జమున, రిజిస్ట్రార్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, రాష్ట్ర గవర్నర్‌కు కులపతి హోదాలో స్వాగతం పలికారు. స్నాతకోత్సవ ప్రొసీజర్ ప్రారంభించి రాష్ట్ర గవర్నర్ నేటి గౌరవ అతిథి పద్మ శ్రీ పద్మజా రెడ్డికి గౌరవ డాక్టరేట్‌ను అందించారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో డిగ్రీ పట్టాలు అందుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విశ్వ విద్యాలయ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆగివున్న పాల ట్యాంకర్‌ను ఢీకొన్న కారు...
ముగ్గురు దుర్మరణం

తవణంపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త: రోడ్డు ప్రక్కన ఆగి వున్న పాల ట్యాంకర్‌ను వెనుకవైపు నుండి అతివేగంగా కారు ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని తిరుపతి-బెంగళూరు జాతీయ రహదారిలోని కాణిపాకం పట్నం వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ఒంగోలు జిల్లా నాగులపాడు మండలం ముప్పాల గ్రామంకు చెందిన ఆంజినేయులు కుమారుడు అద్దంకి అశోక్‌బాబు(33) సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా బెంగళూరులో పని చేస్తున్నాడు. ఇతను భార్య, కుమారుడితో కలిసి అక్కడే కాపురం వుంటున్నాడు. ఇతను శుక్రవారం భార్య మౌనిక(29), కుమారుడు ప్రభావ్(3)లతో కలిసి సొంత కారులో తమ స్వగ్రామంకు బయలుదేరారు. ఈ నేపథ్యంలో కాణిపాకం పట్నం వద్ద తిరుపతి-బెంగళూరు జాతీయ రహదారిలోని సర్వీసు రోడ్డులో ఆగివున్న పాల ట్యాంకర్‌ను అతి వేగంగా వెళ్ళి వెనుకవైపు నుండి ఢీకొన్నాడు. ఈ సంఘటనలో కారు పూర్తిగా నుజ్జునుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న అశోక్‌బాబు, భార్య మౌనిక, కుమారుడు ప్రభవ్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. కారు వేగంగా ట్యాంకర్‌ను ఢీకొనడంతో కారు ట్యాంకర్ వెనుకవైపు దూసుకువెళ్ళింది. దీంతో సంఘటనా విషయం తెలుసుకొన్న పోలీసులు అక్కడికి చేరుకొని జెసిబి సహాయంతో అతికష్టంపైన కారును బయటికి లాగా అందులో ఇరుక్కుపోయిన ముగ్గురి మృతదేహాలను వెలుపలికి తీశారు. అలాగే మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ప్రమాద సమాచారం తెలుసుకొన్న వెంటనే జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి, ఎఎస్పీ శ్రీనివాసరావులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను పరిశీలించారు. అప్పటికే అక్కడికి చేరుకొన్న చిత్తూరు నగర డిఎస్పీ శ్రీనివాసమూర్తి, వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్, తవణంపల్లి ఎస్ఐ ప్రసాద్‌లు మృతుల వివరాలను తెలుసుకొని వారికి సమాచారం అందించే పనిలో నిమగ్నం అయ్యారు.

కాలనీల నిర్మాణాలు వేగవంతం : కలెక్టర్

బంగారుపాళ్యం, నవంబర్ 11 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో చేపట్టిన జగనన్న కాలనీల నిర్మాణల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో కలెక్టర్ హరినారాయణన్ సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. తంబుగానిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను కలెక్టర్ పరిశీలించారు. అలాగే కరిడివారిపల్లి గ్రామ సమీపంలో నిర్మాణంలో వున్న జగనన్న కాలనీ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్దిదారులకు సకాలంలో బిల్లులు అందేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, ఇటుక ఇతర వస్తువులను సకాలంలో అందించి నిర్మాణ పనులు వేగవంతంకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తుంబకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనుల కింద జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. అలాగే తుంబకుప్పంలో జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు కేటాయించాలని, స్మశానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని స్థానిక సర్పంచ్ లీలావతమ్మ కలెక్టర్‌ను కోరారు. ఆరోగ్య కేంద్రంకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారి డాక్టర్ లోహిత్‌కు సూచించారు. అనంతరం తుంబపాళ్యం నందు ఎమ్మెల్యే చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. తుంబపాళ్యంలో జగనన్న కాలనీలో జగనన్న కాలనీలో స్థలాలు కేటాయించాలని పలువులు లబ్దిదారులు కలెక్టర్‌కు విన్నవించారు. త్వరలో నివాస స్థలాల సేకరణపై తగు చర్యలు తీసుకొంటామని వారికి హామీ ఇచ్చారు. కలెక్టర్‌తో పాటు ఎంపడిఓ శ్రీధర్, తహసిల్దారు బెన్నురాజ్, ఎంఇఓ నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ శ్రీధర్, హౌసింగ్ ఎఇ గుణశేఖర్‌రెడ్డి, ఇరిగేషన్ ఎఇ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు

- ప్రజలు అప్రమత్తంగా వుండాలి -
కంట్రోల్ రూమ్ 94910 77325
ఏర్పాటు - కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త: బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని ప్రజలు అప్రమత్తంగా వుండాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు వుండటంతో శుక్రవారం కలెక్టర్ హరినారాయణన్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తం చేశారు. వాగులు, వంకలు, చెరువుల వద్ద అప్రమత్తంగా వుంటూ నీటి నిల్వ సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరిసర ప్రాంతాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తుండాలని స్పష్టం చేశారు. వర్షాలతో ఎక్కడా ప్రాణ నష్టం జరుగకుండా రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, ఇరిగేషన్, ఇతర శాఖల అధికారులు విధులను పక్కాగా నిర్వర్తించాలన్నారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రధాన కార్యస్థానాల్లో అందుబాటులో వుండి ఎక్కడ ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సేవలు అందించడానికి సిద్ధంగా వుండాలన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని వర్షాలకు ఎక్కడైనా ఎదైనా ప్రమాద సంఘటనలు జరిగితే సత్వరం 94910 77325 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ఎప్పటి కప్పుడు వర్ష సమాచారంను జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలన్నారు.

జిల్లా అంతటా తుఫాను వానలు!

-తిరుపతి పరిసరాల్లో మోస్తరు వర్షం

ప్రభాతవార్త-తిరుపతి:
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం,రుతుపవనాలు తోడవడంతో తిరుపతి, చిత్తూరు జిల్లా వ్యాప్తంగా మోస్తరుగా వానలు కురుస్తున్నాయి. తిరుపతి జిల్లాలో తిరుపతి, రేణిగుంట, శ్రీకాళహస్తి, సత్యవేడు, జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం మోస్తరుగా వర్షం కురిసినా కొద్దిసేపు తెరపించింది. మళ్ళీ సాయంత్రం నుంచి వాన కురుస్తోంది. గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత కురుస్తున్న వర్షాలకు జిల్లాలో జనజీవనం స్తంభించింది. అనేక ప్రాంతాల్లో వర్షంతో చిరువ్యాపారులు, రైతులు, ప్రజాజీవ నానికి ఆటంకాలు ఏర్పడ్డాయి. రెండురోజులు జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం కూడా అప్రమత్తమైంది. ముందుజాగ్రత్తగా మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని హెచ్చరికలు జారీచేశారు. ఓ వైపు రుతుపవనాల ప్రభావం మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తీవ్రంగా వర్షాలు కురిసే ప్రమాదం వుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం కూడా అన్ని చర్యలు తీసుకుంది. తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి 0877-2236004 నంబర్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచింది. తిరుపతి జిల్లాలోనేగాక చిత్తూరుజిల్లాలోని పలు మండలాల్లో అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, చిత్తూరు జిల్లా కలెక్టర్ హరిచందన్ రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపకశాఖ, రెస్క్యూటీమ్, ప్రత్యేక బలగాలను సిద్ధం చేసి అప్రమత్తం చేస్తున్నారు. ముఖ్యంగా లోతట్లు ప్రాంతాల ప్రజలు, గ్రామీణ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం ఉదయం నుంచి కురుస్తున్న మోస్తరు వర్షానికి జనజీవనం స్తంభించింది. చిరువ్యాపారులు తమ వ్యాపారాలు జరగక అవస్థలు పడుతున్నారు.ముఖ్యంగా తిరుపతి నగరంలో అనేక ప్రాంతాల్లో రోడ్లు బురదమయమయ్యాయి. ఆర్టీసి బస్టాండు. రైల్వేస్టేషన్ ప్రాంతాలు భక్తులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. తిరుపతి జిల్లాలో తీరప్రాంత మండలాలు తడ, సూళ్ళూరుపేట, వాకాడు. కోట, చిల్లకూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోస్తరుగా నమోదవుతున్న వర్షపాతంతో రైతులకు కొంత ఊరట నిస్తున్నా పంట చేతికి వచ్చిన రైతులు అవస్థలు పడుతున్నారు. తిరుమలకొండపై కురుస్తున్న వర్షాలకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గదుల్లోంచి బయటకు రాలేక, ఆలయంలోపలకు తడుస్తూనే వెళుతున్నారు.

జగనన్న ఇళ్లు పేదలందరి కళ్లల్లో కన్నీళ్లు

-జనసేన జిల్లా ఇన్‌ఛార్జ్ డా॥పసుపులేటి హరిప్రసాద్

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 11 ప్రభాతవార్త: జగనన్న ఇళ్లు అనేవి పేదలందరి కళ్లల్లో కన్నీళ్లు మిగిల్చాయి తప్ప ఒరిగిందేమీ లేదని జనసేన పిఏసి సభ్యుడు, జిల్లా ఇన్‌ఛార్జ్ డా॥పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్, పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి,జనసైనికులు బాబ్జి, ఆకే పాటి సుభాషిణి, కీర్తన, లక్ష్మి, ఆనంద్, డా॥బాబు, కృష్ణయ్య, పార్థు, సుమన్ రాయల్‌లతో కలిసి మాట్లాడారు. జగనన్న ఇల్లు నక్సలైట్లు,దారి దోపిడీ దారులకు నివాసాలుగా మారాయని ఆరోపించారు.వైసిపి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారుడి ఖాతాలో 2 లక్షల రూ॥లు వేస్తామని వాలంటీర్ల ద్వారా ఖాతాలు తెరిపించారన్నారు. కానీ వారి ఖాతాల్లో డబ్బులు పడలేదని, వైసిపి వారి ఖాతాకు చేరుతుంతదేమో అనే అనుమానం కలుగుతోందన్నారు. అందరికీ ఇళ్లు అనే పథకంలో స్కాం తప్ప స్కీం అన్నది లేదన్నారు.తాము అధికారంలోకి వస్తే 30 లక్షల పక్కా గృహాలు పేదలకు కట్టిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. అయితే 34 వేల కోట్లు మౌళిక సదుపాయాల కోసం వెచ్చించామని ప్రభుత్వం చెబుతోంది. ఈ చిత్తూరు జిల్లాలో 14 నియోజకవర్గాలలో ఉన్న జగనన్న కాలనీలలో ఒక్క చోటైనా మౌళిక సదుపాయాలను పూర్తి చేశారా అని ప్రశ్నించారు. దీనికోసం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రూపొందించిన 'జగనన్న మోసం' హ్యాష్ ట్యాగ్‌ను పంపడం జరిగిందన్నారు.ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించేందుకు 12,13,14 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికీ వెళ్లి వైసిపి బండారాన్ని బట్టబయలు చేస్తామన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- డిప్యూటీ సీఎం

వెదురుకుప్పం, అక్టోబర్ 11 ప్రభాతవార్త : ప్రజల సంక్షేమం కొరకే ప్రభుత్వం నిరంతరం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టుతుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. మండలంలోని ఆళ్ళమడుగు సచివాలయం పరిధిలోగల పల్లాలు, యనమలమందలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్ళి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాలు అందడం వాటి ప్రయోజనం గురించి ప్రశ్నించి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాల కరపత్రాలు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక అవసరాలైన విద్యా, వైద్య రంగాలకు జగనన్న అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగుతుందన్నారు. నాణ్యమైన విద్యా నందించడమే లక్ష్యంగా నాడు-నేడు పథకం ద్వారా పాఠశాల భవనాల రూపురేకలను మార్చడం జరిగిందని, అమ్మఒడి పథకంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లోకి 15 వేల రూపాయలు జమ చేయడం జెవికె కిట్లు అందిచడం జరుగుతుందన్నారు. విద్య వసతితో పాటు వైద్య రంగంలో మౌలిక వసతులను కల్పించే దిశగా ఆసుపత్రుల భవన మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం అందజేయడమే లక్ష్యంగా జగనన్న ముందుకువెళ్ళడం జరుగుతుందన్నారు. వర్షం కురుస్తున్న లెక్కచేయకుండా గడప గడపకు వెళ్ళి ప్రవేశ పెట్టుతున్న సంక్షేమ ఫలాలు వివరించడంతో పాటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కరంకు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పుల్లా రెడ్డి, ఎంపిడివో సుధాకర్‌రావు, జడ్పీటిసి సుకుమార్, ఎంపిపి నాగరాణి, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్ రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి పద్మనాభ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ లోకనాథ రెడ్డి, సర్పంచ్ భారతి, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను ప్రశ్నిస్తే కేసులా?

-దేశంలో ఎక్కడా లేని విధంగా మధన్న కేసులు బొజ్జల

శ్రీకాళహస్తి, నవంబర్ 11 ప్రభాతవార్త : ప్రజా సమస్యలపై ప్రశ్నించినా, పోరాడినా శ్రీకాళహస్తిలో పోలీసులు ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసులు బనాయిస్తారని తెలుగు దేశం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 1952 నుంచి 17 మంది ఎంఎల్‌ఏలు పరిపాలిం చారని ప్రస్తుత 18వ ఎంఎల్‌ఏ 'మధన్న ఈజ్ గ్రేట్' అని ప్రశ్నించిన వారిపై దళిత గిరిజన వేధింపుల కేసులు బనాయించడంలో సిద్ధహస్తుడని ఆయనకు చప్పట్లతో అభినందించమని దేశం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాసమస్యలపై పోరాటాలకు కేసులతో బయపడనని ప్రజలకోసం చావడానికైనా సిద్ధమేఅని సుధీర్‌రెడ్డి అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్త లపై కేసులు పెట్టిన ఘనత దక్కించుకున్న ఒకే ఒక వ్యక్తి మధుసూధన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. ప్రజల పక్షాన పోరాడడం తప్పేనా అని అన్నదమ్ములు, అక్క చెల్లెమ్ములు కూడా దీన్ని గమనించాలని కోరారు. తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలతోకలసి డిఎస్‌పి అర్బన్ స్టేషన్‌లో ఉన్నారని వినతిపత్రం ఇచ్చేందుకు వస్తే తాము దౌర్జన్యం చేశామని 25మందిపై కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఎస్‌సి,ఎస్‌టిలపైనే ఎస్.సి, ఎస్.టి అట్రాసిటీ కేసులు పెడుతున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం ఎస్‌సి,ఎస్‌టి కేసులను దుర్వినియోగం చేస్తోందని సుప్రీంకోర్టు పేర్కొందని కేసులు పెట్టిన వారిపై 41ఎ కింద నోటీసులు ఇచ్చి 16రోజుల్లో విచారణ చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. నిరసన తెలిపిన తర్వాత తెలుగుదేశంనాయకులు ఇంటికి పోలీసులు ఇంటికి ఎందుకు వెళ్ళినట్లుతెలిపారు. ప్రతిపక్షపార్టీగా తాము తప్పులను ఎత్తిచూపితే వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత ఎంఎల్‌ఏ మధుసూధన్‌రెడ్డికి ఉందన్నారు. తన స్వగ్రామం ఊరందూరులో నాయిబ్రాహ్మణుడు చక్రవర్తి దేవస్థానానికి 5.30ఎకరా పొలం ఇచ్చారని అయితే ప్రస్తుతం అతన్ని పని నుంచి తొలగించి ఆతని స్థానంలో ఇతరులకు అవకాశం ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు. అందుకే దేవాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. పార్టీలో కష్టపడేవారికి ఎన్నడూ గుర్తింపు ఉంటుందన్నారు. తప్పుడు కేసులు పెట్టిన పోలీసులపై కూడా ప్రైవేటు కేసులు వేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు రెడ్డివారి గురవారెడ్డి, దశరథాచారి, చెంచయ్యనాయుడు, సుబ్బయ్య, మిన్నల్‌రవి, గోపి, మునిరాజనాయుడు, బషీర్, సన్నీ, పోలూరు శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తిరుమల తరహాలో వైభవంగా అమ్మవారి బ్రహ్మోత్సవాలు!

-పంచమితీర్థానికి విస్తృతంగా ఏర్పాట్లు -టిటిడి ఈఓ ఎవి.ధర్మారెడ్డి వెల్లడి

తిరుచానూరు,నవంబర్ 11 ప్రభాతవార్త: తిరుమల తరహాలోనే తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని టిటిడి ఈఓ ఎవి.ధర్మారెడ్డి వెల్లడించారు.శుక్రవారం తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం నందు బ్రహ్మోత్సవాల వాహనసేవలు, పంచమితీర్థం ఏర్పాట్లపై జెఈఓ వీరబ్రహ్మం,ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, నగర కమిషనర్ అనుపమ అంజలి,ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ ఈనెల 20 నుండి 28 వరకు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని,పంచమితీర్థం రోజున అధిక సంఖ్యలో భక్తులు వస్తారు కాబట్టి ఈ ఏడాది ప్రత్యేకంగా కంపార్టుమెంట్లు,జర్మన్ షెడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీవారి ఆలయం నుండి తిరుచానూరు వరకు పడి ఊరేగింపుగా వచ్చే మార్గాలలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని,పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలని,ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని తిరుపతి ఎస్పీని,కమిషనర్

కుప్పం డివిజన్ విఆర్వోల సంఘ అధ్యక్షుడిగా శ్రీనివాసగౌడు

కుప్పంరూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త :

కుప్పం రెవెన్యూ డివిజన్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడిగా ఎఎం శ్రీనివాస్ గౌడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక ఎన్జీఒ భవనంలో కుప్పం డివిజన్ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నికలను ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాలాజీ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా నారాయణ నాయక్, సహ అధ్యక్షుడిగా షఫీ, కోశాధికారిగా సుబ్రమణ్యం, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు హన్మంతరావు, డివిజన్ కార్యదర్శి పద్మనాభం, రాష్ట్ర ఇసి మెంబర్ బాలసుబ్రమణ్యం, చిత్తూరు డివిజన్ అధ్యక్షుడు మార్కొండయ్య, నాలుగు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, విఆర్వోలు పాల్గొన్నారు.

14నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

కుప్పంరూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త :

ఈనెల 14-20 తేదీల్లో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి సత్యవాణి తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకత తెలియజేయడంతో పాటు విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. వివిధ పాఠశాలల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సోగడబళ్ల చెరువు ఆక్రమణలు తొలగించిన అధికారులు

శాంతిపురం, నవంబర్ 11 ప్రభాతవార్త :

శాంతిపురం మండలం సోగడబళ్ల పెద్ద చెరువు ఆక్రమణలను శుక్రవారం రెవెన్యూ అధికారులు వర్షం పడుతున్నా గొడుగులు పట్టుకుని జెసిబి సాయంతో తొలగించారు. చెంగుబళ్ల పంచాయతీ మాజీ సర్పంచ్ గోపాల్ మండల కార్యాలయం ఎదుట ఈవిషయంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం విదితమే. దీంతో అధికారులు చెరువు వద్ద ట్రెంచ్ తవ్వించారు. ఇంకా కొంత ఆక్రమణలు ఉన్న నేపథ్యంలో అక్కడ పంట సాగవుతోందని పూర్తయ్యాక ఆక్రమణలు తొలగిస్తామని రైతులు అధికారులను కోరడంతో అధికారులు వెనుతిరిగారు. అయితే మాజీ సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ ఆక్రమణలు తూతూమంత్రంగా తొలగించారని పేర్కొన్నాడు. ఈవిషయంగా తాను కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ లోకేశ్వరరావు, ఆర్ఐ మధు, విఆర్వో చెంగలరాయలు, సర్పంచ్ భాస్కర్, విఆర్ఎలు, సర్వేయర్ పాల్గొన్నారు.

పక్కా ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి : జడ్పీటిసి

శాంతిపురం, నవంబర్ 11 ప్రభాతవార్త :

మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు గాను కొత్తగా 650 పక్కా ఇళ్లు మంజూరయ్యాయని సర్పంచులు, ఎంపిటిసిలు ఈ గృహాలను అర్హులకు కేటాయించాలని జడ్పీటిసి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కూడా 800దాకా పక్కా ఇళ్లు మంజూరు కాగా 120గృహాల పనులు ఇంకా చేపట్టాలని పనులు వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో ఎంపిడిఒ హేమమాలిని, హౌసింగ్ అధికారులు, వైస్ ఎంపిపి పట్టాభి, దండపాణి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ సమస్యలు తీర్చుతాం : ఎమ్మెల్సీ

కుప్పంరూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త :

స్థానిక డా॥ వైసి జేమ్స్ఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో నెలకొన్న సమస్యలు తీర్చుతామని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కళాశాలను సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో గుడుపల్లె జడ్పీటిసి కృష్ణమూర్తి, సలహాదారు ఆర్. శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఎమ్మెల్సీ భరత్ 30వేల విరాళం

కుప్పంరూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త :

చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఇటీవల రామకుప్పం మండల ం కెంచ నబళ్ల పంచాయతీ గా ంధీనగరంలో గడపగడ పకు కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యం లో స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శిం చగా అక్కడ మధ్యాహ్న భోజనం వండేందుకు సరైన పాత్రలు లేకపోవడం ఎమ్మెల్సీ గుర్తించారు. దీంతో పాఠశాలకు వంటసామగ్రి కొనుగోలుకు ముప్పై వేలను అందించారు.

చెరువులోదూకి విధ్యార్థి ఆత్మహత్య..!

బైరెడ్డిపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త :

డిగ్రీ విద్యార్థి చెరువులోదూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బైరెడ్డిపల్లి మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలా... బైరెడ్డిపల్లి మండలం దేవదొడ్డి పంచాయతీలో కార్తిక్‌కు ఇద్దరు కుమారులు ఉండగా రెండవ కుమారుడు రాజేష్(19) పలమనేరు ప్రభుత్వ కళాశాలలో మూడవ సంవత్సరం డిగ్రీ చదువుచున్నాడు రెండు రోజుల క్రితం బైకు కొనివ్వాలని తండ్రిని కోరగా డిగ్రీ పూర్తిచేసిన అనంతరం బైకు కొనిస్తానని తండ్రి తెలపడంతో రాజేష్ మనస్థాపానికి గురై ఇంటినుండి వెళ్ళిపోవడం జరిగింది. గత రెండురోజులుగా తల్లిదండ్రులు గాలింపు చర్యలు చేపట్టారు అయితే ఇదే క్రమంలో శుక్రవారం ఉదయం ఊరిపక్కన వున్న చెరువులో ఓ యువకుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీయగా అది రాజేష్ మృతదేహం అని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి పంచనామా నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

వెదురుకుప్పం, అక్టోబర్ 11 ప్రభాతవార్త :

జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అబ్దుల్ కలామ్ ఆజాద్ జన్మదినం పురస్కరిం చుకుని నిర్వహిం చుకును జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో భాగంగా ముందుగా ఆయన చిత్ర పటంకు పూలమాలవేసి నివాళి అర్పించారు. విద్యా ప్రాధాన్యతను గుర్తించి విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతశిఖారాలు చేరుకోవలని చూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుశాఖా అధ్యక్షులు భీమమోహనరావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రావు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ వెంకటేశు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు సెక్యూరిటీ గార్డు మృతి!

సత్యవేడు,నవంబర్ 11 ప్రభాతవార్త :

సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ పాముకాటుకు గురై వి.శ్రీనివాసులు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వివరాలు ఇలా మండలపరిధిలోని మల్లవారిపాలెం తూర్పు పంచాయితీకి చెందిన శ్రీనివాసులు డానీ సెక్యూరిటీ సర్వీసులో సెక్యూరిటీ చేరి టిసిఐ కంపెనీలో గేట్ వద్ద విధులు నిర్వహిస్తుండగా సుమారు 10.30నిమిషాల సమయంలో పాము కరిచింది. బాధితుడు తన కుటుంబ సభ్యులకు తెలపడంతో వైద్య నిమిత్తం స్థానిక కావేరి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యకోసం ఆంబులెన్స్‌లో శ్రీకాళహస్తిలోని ఎంజీఎమ్‌కు తరలించగా మార్గమధ్యలోనే పరిస్థితి విషమించడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ మృతిచెందాడని నిర్ధారించడంతో బంధువులు మృతదేహాన్ని ఇంటికి తీసుకురావడం జరిగింది.

ధర్మరాజుల స్వామి ఆలయ అభివృద్ధికి రూ 2.50 కోట్లు మంజూరు

కుప్పం, నవంబర్ 11 ప్రభాతవార్త :

గుడుపల్లె మండలం యామనూరు శ్రీ ధర్మరాజుల స్వామి ఆలయ అభివృద్ధికి సిఎం వైఎస్ జగన్మో హన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు రూ 2.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. గతంలో ఆలయంలో అభివృద్ధి పనులు పూర్తిగా చేయక నిలిపేశారన్నారు. ఆలయంకు ఉన్న ప్రాధాన్యతను మంత్రికి వివరించగా ఆలయ అభివృద్ధికి, ముఖ మండపం నిర్మాణంకు గాను రెండున్నర కోట్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారన్నారు. మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, ఎంపిపిలు అశ్విని, వరలక్ష్మి, జడ్పీటిసిలు ఎడిఎస్ శరవణ, కృష్ణమూర్తి, యామనూరు సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పత్రాల మునిరత్నం,శాంతిపురం కన్వీనర్ దండపాణి, గుడుపల్లె కో కనీ ్వనర్ రామూర్తి, వైకాపా నేత సంపత్, కౌన్సిలర్ రంగయ్య, వెంకటేష్, యామనూరు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుప్పంరూరల్ సిఐగా రియాజ్ అహ్మద్ బాధ్యతలు

కుప్పం, నవంబర్ 11 ప్రభాతవార్త :

కుప్పం రూరల్ సిఐగా ఎం.రియాజ్ అహ్మద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇదివరకు పుట్టపర్తి జిల్లా కదిరి సిఐగా విధులు నిర్వహించేవారు. కుప్పంలో రూరల్ సిఐగా పనిచేస్తున్న సూర్యమోహన్‌రావు బదిలీ కావడంతో పోలీసు ఉన్నతాధికారులు రూరల్ సిఐగా రియాజ్ అహ్మద్‌ను నియమించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

మాల్దీవుల్లో అగ్ని ప్రమాదంలో రొంపిచెర్ల మహిళ మృతి

రొంపిచెర్ల, నవంబర్ 11 ప్రభాతవార్త :

మాల్దీవుల రాజధాని మాలెలో జరిగిన అగ్ని ప్రమాదంలో భారతీయులు 9మంది మృతి చెందిన సంఘ టన తెలిసిందే. అందులో చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలాని కిచెందిన మహిళ ఉంది. మండలంలోని చిచ్చిలివారిపల్లె పంచాయతీ అంకాలహరి జనవాడకు చెందిన సుజాత (35) నాలుగు సంవత్సరాల క్రితం బ్రతుకు దెరువు కోసం మాల్దీవులకువెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసుకుంటూ మాలె పట్టణంలో అద్దె ఇంట్లో మూడో అంతస్తులో ఉంటోంది. బుదవారం రాత్రి కింద ఉన్న సెల్‌షాపులో అగ్ని ప్రమాదం జరిగింది. పెద్ద ఎత్తున మంటలు చెలరేగి ఆ భవనంలో ఉన్న ఆమెతో పాటు తొమ్మిది మంది భారతీయులు మృతి చెందారు. మృతురాలి కుటుంబీకులు రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి విషయం తెలిపారు. ఆయన సుజాత మృతదేహాన్ని తెప్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉండగా ఆమె భర్త సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలోమృతి చెందాడు. దీనితో కుమార్తెలు దిక్కులేని వారయ్యారు. పిల్లలను ఆదుకోవాలని ప్రభుత్వం సాయం చేయాలని కోరుతున్నారు.

నాడునేడు పనులకు భూమి పూజ

రొంపిచెర్ల, నవంబర్ 11ప్రభాతవార్త:

మండల పరిదిలోని పెద్దమల్లెల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నాడునేడు పనులకు ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో తరగతి గదుల కొరత ఉందని విద్యార్థుల తల్లిదండ్రుల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారని చెప్పారు. దీనితో ఆయన రూ.72 లక్షలతో ఆరు అదనపు తరగతి గదులను మంజూరు చేయించారని పేర్కొన్నారు. దీనితో భూమి పూజ చేశామని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండోఅధ్యక్షుడు హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీ నూలురెడ్డెప్ప, సర్పంచి రమణయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ ప్రేమనందనం, ప్రధానోపాధ్యాయులు నాగార్జున,వైకాపా నాయకులుభాస్కరరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ షెడ్ కార్యక్రమాలను వినియోగించుకోవాలి

సదుం, నవంబర్ 11ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు వాటర్‌షెడ్ కార్యక్రమాలను వినియోగించుకోవాలని వాటర్ షెడ్ పీఓ శోభారాణి అన్నారు. శుక్రవారం జోగివారిపల్లె పంచాయతీ కార్యాలయంలోవాటర్‌షెడ్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచిఅనితాకుమారి, వాటర్‌షెడ్ చైర్మెన్ రమేష్‌రెడ్డి, వైస్‌ఛైర్మెన్ నిర్మల, పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం,జేఈ వెంకటముని, టీఓలు గుణవతి,నవీన్, కమిటీ సభ్యులు ,వాలంటీర్లు, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ సేవలో అటవీశాఖాధికారులు

బోయకొండ(చౌడేపల్లి), నవంబర్ 11 ప్రభాతవార్త :

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మను పలువురు అటవీశాఖాధికారులు దర్శించుకొన్నారు. పిసిసిఎఫ్ మధుసూధన్‌రెడ్డి, సిసిఎఫ్ నాగేశ్వరరావు, డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి, రేంజర్ బాలకృష్ణారెడ్డిలను అధికారులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ఇఒ చంద్రమౌళిలు దేవస్థానంకు అవసరమైన స్థలం గురించి అధికారులతో చర్చించారు. ఆలయ అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రికి ఘననివాళి

పెద్దపంజాణి నవంబర్ 11 ప్రభాతవార్త :

పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిల్లి ఎంపిపి పాఠశాల నందు శుక్రవారం భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశానికిస్వాతంత్రంవచ్చినతరువాతతొలి విద్యాశాఖ మంత్రిగా పదవి స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత వాణీశ్రీ,అంజప్ప,హేమంత్‌కుమార్,రాజేష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకంలో యూనియన్ బ్యాంకు : జడ్పీ సిఇఓ

చిత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త:

యూనియన్ బ్యాంకు అన్ని వర్గాల కోసం ఏర్పాటు కావడంతో అభివృద్ధి పథంలో నడుస్తోందని జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. యూనియన్ బ్యాంకు స్థాపించి 103 సంవత్సరాలు పూర్తయి 104వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా చిత్తూరు యూనియన్ బ్యాంకులో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ఎం.రంగప్రసాద్ జడ్పీ సిఇఓను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

పేకాట కోడి పందెలు పై నిఘా : సిఐ

వెంకటగిరిరూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త:

వెంకటగిరి సర్కిల్ పరిధిలోని వెంకటగిరి,బాలాయపల్లి,డక్కిలి మండాలల్లో కోడి పందెలు పేకాటపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు వెంకటగిరి పట్టణంలో చోరీలపై ప్రత్యేక దృష్టి ఏర్పాటు చేసినట్లు వెంకటగిరి సర్కిల్ సిఐ రామకృష్ణ అన్నారు.శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయిన మాట్లడుతూ వెంకటగిరి పట్టణ,గ్రామీణ పరిధిలల్లో చోరీలు,ఈవ్‌టీజింగ్ జరగకుండా తిరుపతి జిల్లా ఎస్పీ గూడూరు డిఎస్పీ ఆదేశాలు మేరకు చట్ట రీత్యా చర్యలు తప్పవని అన్నారు. అదే విధంగా ఎవ్వరైన సరే అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడేతే చర్యలు తప్పవని హెచ్చరించారు.కొత్త వ్యక్తులు ఇచ్చే తినుబండరాలు తినకోడదని తెలిపారు.మోటార్ బైక్‌లను ఇంటిముందు ఉంచుకోనేవారు తప్పకుండా హ్యాండ్ లాక్ వేయాలని తెలిపారు.గుర్తు తెలియని వ్యక్తులు అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 08625-257033,లేదా 9440796348 నంబర్లుకు సమాచారం అందించాలని స్థానిక పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు.

వాహనాలు సరే...వస్తువులు ఎక్కడ!

వెంకటగిరిరూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త:

వెంకటగిరి అటవి శాఖలో అంతు లేని అవినీతి జరుగుతుందని బయట గుస గసలు అధికంగా వినిపిస్తున్నాయి. గత కోద్ది సంవత్సరాలు క్రితం అటవి శాఖ అధికారులు ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే వాహనాలు ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకోన్నారు. అయితే దుంగలను మాత్రం గోడౌన్‌లో భద్రపరిచిన వాహనాలను మాత్రం అటవి శాఖ కార్యలయం ప్రాంగణంలోనే ఉంచడంతో కొందరు అధికారుల చొరవతో అక్కడ పని చేస్తున్నసిబ్బంది సీజ్ అయిన వాహనాలల్లో విలువైన వస్తు సామగ్రిని రాత్రి వేళలల్లో స్వాహా చేసి బయట విక్రయిస్తున్నారనేవిమర్శలుఅధికంగావినిపిస్తున్నాయి.పైకిమాత్రవాహనాలుబాగాఉన్నట్లేకనీపిస్తాయి. అయితే లోపలమాత్రంఉత్తదోల్లెననిగతంలోవేలంలో వాహనాలుదక్కించుకోన్నవారు ఆవేదన వ్యక్తం చేశారు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరవలేనివి

వెంకటగిరిరూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా వెంకటగిరి విశ్వోదయ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రం పటంకు పూలమాలలు వేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రవీంద్రబాబు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ కె జానికిరామయ్య,లెక్చర్లు వెంకటశేషయ్య(శేషు) తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి

వెంకటగిరిరూరల్,నవంబర్ 11 ప్రభాతవార్త:

పట్టణ, గ్రామీణ ప్రాంతాలల్లోని అర్హులైన ప్రతి రైతు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు పథకాలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని వెంకటగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు నాగర్జున్ సాగర్ అన్నారు.శుక్రవారం వెంకటగిరి వ్యవసాయ శాఖ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లడుతూ రబీ సీజన్‌లో ట్రీమ్ సీగర్ ద్వారా వరి సాగు ఆర్ఎన్ఆర్ 15048 రకంతో అనుకూలంగా ఉంటుందని దీని వల్ల వ్యవసాయ ఖర్చులు తగ్గితక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పోందవచ్చునని తెలిపారు.వెంకటగిరి వ్యవసాయశాఖ అధికారిణి సుజాత,పశువైద్య అధికారి కిషోర్,సహాయ మండలి సభ్యులు కృష్ణరెడ్డి,మురళికృష్ణ,ఎఇఒ రామ్మోన్ వివిఎ శికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఓజిలిలో వర్షం... రైతుల్లో ఆనందం

ఓజిలి, నవంబర్ 11 ప్రభాతవార్త :

మండలంలోని ఓజిలి, ఆరిమేనుపాడు, కురుగొండ, మానమాల, రాచపాలెం, రాజుపాలెం, వజ్జావారిపాలెం తదితర గ్రామా ల్లో శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ వర్షంతో రైతులు ఆనందంవ్యక్తంచేశారు.రైతులు వ్యవసాయ పనులు జోరుగా చేపట్టేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఈ వర్షంతో రోడ్లు, వీధులు బురదమయంగా మారాయి. ఆయా గ్రామాల్లోరైతులువరినాట్లువేసేపనిలో నిమగ్నమయ్యారు. పంట పొలాలు పచ్చదనంతో పులకరిస్తున్నాయి. రైతులు ఆనందంతో ఉరకలేస్తూ పనులను చేస్తున్నారు.

చినుకులకే చిత్తడిగా మారిన రోడ్లు

కోట, నవంబర్ 11 ప్రభాతవార్త :

కోట మండలంలో శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం చట్టబడటంతో పాటు ఉరుములతో కూడినవర్షంకురిసింది.దీంతోవిద్యానగర్,కోటలోనిప్రధానరోడ్లన్నీ చిత్తడిగా మారాయి. పాదచారులు,ద్విచక్ర వాహనదారులుఈరోడ్లపై ప్రయాణించాలంటేఇబ్బందులుపడ్డారు. రోడ్లు సక్రమంగా లేకపోవడంతోఈరోడ్లపై చిన్నపాటి గుంతల్లో నీరు నిలిచిపోయి వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.

మోటార్‌సైకిల్ చోరీ...నిందితుని పట్టివేత

తడ, నవంబర్ 11 ప్రభాతవార్త :

తడ మండలం చినమాంబట్టు వద్ద గురువారం ఒక మోటారుసైకిల్ దొంగతనానికి గురైంది. శుక్రవారం నిందితుని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ జె.పి.శ్రీనివాసరెడ్డి కథనం మేరకు, మాంబట్టు సెజ్‌లోని మ్యాక్స్ కింగ్ పరిశ్రమలో పనిచేస్తున్న ఎం.విజయ్ అనంతపురం జిల్లా వాసి. చినమాంబట్టులో తన ఇంటి ముందు మోటార్‌బైక్ ఉంచి గురువారం ఉదయం చూడగా అది చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వేగంగా దర్యాప్తు మొదలుపెట్టగా శుక్రవారం తడ మండలం వాటంబేడు మార్గంలోని పాములమిట్ట మలుపు వద్ద నిందితుడు వి.రాహుల్ మోటార్‌సైకిల్‌తో సహా దొరికిపోయాడు. వేరే వారికి దాన్ని అమ్మకానికి పెట్టడంతో సమాచారం అందినట్లు తెలిసింది. నిందితుడైన రాహుల్ తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా మీంజూరుకు చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు. ఇతన్ని సూళ్లూరుపేట కోర్టులో ప్రవేశపెట్టారు. ఇటీవల ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో వరుసగా బైక్‌లు దొంగతనాలు జరగ్గా పోలీసులు ఒకేసారి పెద్దమొత్తంలో వాటిని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

జగనన్న క్రీడా సంబరాలకు దరఖాస్తులు చేయండి

శ్రీహరికోట (తడ), నవంబర్ 11 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న క్రీడా సంబరాలు 2022 నిర్వహిస్తున్నట్లు సూళ్లూరుపేట నియోజకవర్గం వ్యాయామ ఉపాధ్యాయుడు, స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సన్నాయి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీహరికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆయన 18 సంవత్సరాల పైబడిన యువతీ యువకులు ఈ నెల 13న సూళ్లూరుపేటలోని వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలన్నారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో డిసెంబర్ 21న ఈ క్రీడా సంబరాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన వారు మాత్రమే ఈ సెలక్షన్‌కు వచ్చి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాలని సన్నాయి భాస్కర్ వివరించారు.

రెయిన్ కోట్లు, బూట్లు పంపిణీ

తడ, నవంబర్ 11 ప్రభాతవార్త :

తడ గ్రామ పంచాయతీలో పనిచేసే పారిశుధ్య సిబ్బంది, పీడబ్ల్యూఎస్ ఆపరేటర్లకు శుక్రవారం తడ సర్పంచ్ కె.ఆర్ముగం రెయిన్ కోట్లు, బూట్లు పంపిణీ చేశారు. వర్షాకాలంలో విధులు నిర్వహించేటప్పుడు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సర్పంచ్ వీటిని సిబ్బందికి పంచిపెట్టారు. ఇటీవల తడ పంచాయతీ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో బహుళ అంతస్తుల భవనాలు, లేఅవుట్లు పెరిగిన కారణంగా సిబ్బందికి భారం పెరిగిందని, వారికి సాయపడటం తన కర్తవ్యంగా భావిస్తున్నానని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మస్తానయ్య, వీఆర్‌వో బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలోని వంద బీసీ గురుకులాల్లో మెరుగైన విద్య

కోట, నవంబర్ 11 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని 100 బీసీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ఉన్నాయని, అందులో మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని రాష్ట్ర బీసీ గురుకులాల కార్యదర్శి కృష్ణమోహన్ చెప్పారు. శుక్రవారం కోట మండలం గూడలి గ్రామంలో బాలికల బీసీ పాఠశాల, కోటలోని బాలుర బీసీ గురుకులాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో 37,760 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పారు. బీసీ గురుకులాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, ఇంకా మెరుగైన వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గూడలి గ్రామంలోని బాలికల పాఠశాలలో మహిళా ప్రిన్సిపాల్‌

తిరుపతి డివిజన్

శ్రీకాళహస్తి-పల్లం రోడ్డును వెడల్పు చేయండి!

శ్రీకాళహస్తి రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తి-పల్లం రోడ్డును వెడల్పుచేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి శ్రీకాళహస్తిశాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిని కోరారు.శుక్రవారం ఆయన శాసనసభ్యుని కలసి వినతి పత్రం అందించారు.ఈ మార్గంలో నేడు భారీ పరిశ్రమలు వచ్చాయి. అంతేకాక జగనన్న కాలనీలో వేలాది ఇళ్ళ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి రోజూ వేలాది మంది జనం, అలాగే వాహనాలు,భారీ వాహనాలు ఈ మార్గం గుండా వెళుతున్నాయి. దాంతో ఎప్పుడో వేసిన రోడ్డు ప్రస్తుత అవసరాలను తీర్చలేకుంది. ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి స్పందించి రోడ్డు విస్తర్ణ చేయాలని కోరారు.

రోడ్డు మంజూరు అయ్యింది!

శ్రీకాళహస్తి పల్లం రోడ్డుకు సంబంధించి వయ్యాల కృష్ణారెడ్డి ఇచ్చిన వినతి పత్రానికి స్పందించిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డుకు సంబంధించి ముఖ్యమంత్రితో చర్చించామని ఈ రోడ్డు బాగు చేస్తే సుమారు 16కిలో మీటర్ల ప్రయాణం కలసి వస్తుందని వివరించి అనుమతి తీసుకున్నామని వివరించారు. త్వరలోనే ఆర్‌అండ్‌బి శాఖ ద్వారా విస్తరణ కార్యక్రమాలు చేపడతామని వివరించారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

-రూ.5లక్షలు విలువచేసే 116గ్రాముల స్వాధీనం

.శ్రీకాళహస్తి పట్టణంలోని టుటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీశ్రీనగర్‌లో నివాసం ఉంటున్న శ్రీధర్ ఆచారి ఇంటిలో కుటుంబసభ్యులు కాశీయాత్రలో ఉండగా గుర్తు తెలియని దొంగలు ఇంటిలోకి ప్రవేశించి సుమారు 144గ్రాముల బంగారు నగలు, మరియు బ్యాంకు నుంచి తీసుకున్న రుణంలో మిగిలి ఉన్న రూ.4లక్షలు నగదు అపహరించిన విషయం విదితమే. దీనిపై కేసు నమోదు చేసిన టుటౌన్ సిఐ భాస్కర్‌నాయక్ సిఆర్.నం.143/2022/యు/ఎస్457, 380 ఐపిసి కేసుగా నమోదు చేశారు. దీంతో కేసు దర్యాప్తు చేపట్టిన సిఐ భాస్కర్‌నాయక్, ఎస్ఐ మహేష్‌లతో పాటు హెడ్‌కానిస్టేబుల్ పూర్ణ, కానిస్టేబుళ్ళు శ్రీను, చటర్జీ, నాగభూషణం, బాబురావు, మహేష్‌లు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులకోసం గాలించారు. ఈనేపథ్యంలో శుక్రవారం పాతనేరస్తుడుగా ఉన్న పి.వెంకటేష్‌ను ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్నట్లు సమాచారం అందగా అరెస్టుచేసినట్లు తెలిపారు.

స్వర్ణముఖి జలకళ.. భక్తుల ఆనందహేల

శ్రీకాళహస్తి,నవంబర్ 11 ప్రభాతవార్త :

ఉత్తరవాహినిగా, జీవనదిగా సాగుతున్న స్వర్ణముఖి నదికి గత వారం రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలతో పాయగా నీరు వస్తుంది. గత ఏడాది రెండు సార్లు నదికి నవంబర్ మాసంలో వరద వచ్చింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో జీవనదిలో నీరు పొంగుతుంది.అంటే నదికి వరద వస్తుంది.కార్తీక మాసంలో ఈ నెల 22న మాస శివరాత్రి సందర్భంగా 'స్వర్ణముఖి దీపాల హారతి ఇవ్వటానికి' భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారం క్రితం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టుబట్టి నదిలోని పిచ్చిమొక్కలను తొలగించారు. నదికి వరద నీరు చేరుతుండటంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కోర్కెల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు

శ్రీకాళహస్తి, నవంబర్ 11 ప్రభాతవార్త :

నేడు ముస్లిం సమాజంలో యువకులు, మధ్యవయస్కులు 'కోర్కెల ఊబి'లో కొట్టుమిట్టాడుతూ మన సంప్రదాయాలను విస్మరిస్తున్నారని మన మార్గదర్శకులు మహమ్మద్ ప్రవక్త ఆచరించిన విధానాలకు స్వస్తి చెబుతున్నామని శుక్రవారం జామియా మస్‌జిద్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో హాఫీజే ఖుర్ ఆన్ రెహాన్ వివరించారు.మానవ జీవనానికి మంచి మార్గంలో నడవటానికి మన ప్రవక్త ఆచరించిన విధానాలు దిక్సూచి అని వివరించారు.కానీ మనం నేడు ఫ్యాషన్‌మోజులో మన సంప్రదాయాలకు తిలోదకాలిస్తున్నామన్నారు.మసీదుకు వస్తే ఏకాగ్రతతో అల్లాహ్‌ను ప్రార్థిస్తే తప్పక మన బాధలను రూపు మాపుతారన్నారు.కానీ నేడు మనం మసీదుల్లో ప్రార్థనలకు వచ్చినపుడు ఏకాగ్రతతో కాకుండా లోకం వైపు నిమగ్నమౌతున్నామన్నారు.మసీదుల్లో సదుపాయాలను కోరుకోవటం తగదన్నారు. భక్తి శ్రద్ధలతో ఏకాగ్రతతో దేవుని ప్రార్థించాలన్నారు.ఈ సందర్భంగా ఆయన మనం ఆచరించాల్సిన విధి విధానాలను ప్రార్థనాల విధానాలకు సంబంధించి సోదాహరణంగా వివరించారు.

జగనన్న ఇండ్లు..పేదలందరికీ కన్నీళ్ళు..జనసేన

శ్రీకాళహస్తి, నవంబర్ 11 ప్రభాతవార్త :

జగనన్న ఇళ్ళు అనే నవరత్నాల్లో ఒక రత్నం రాష్ట్రంలోనే అతిపెద్ద కుంభకోణంగా మారిందని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి వినుత కోట తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 12,13,14 తేదీల్లో జగన్న ఇళ్ళు, పేదలందరికీ ఇళ్ళు కన్నీళ్ళు అనే కార్యక్రమం చేపట్టబోతున్నట్లు తెలిపారు. పేద ప్రజలను భారీ మోసం చేసి ఈ కార్యక్రమాన్ని ప్రజలకు అర్థం అయ్యే విధంగా అన్ని ప్రాంతాలు ఎక్కడైతే జగన్న కాలనీలు, టిడ్కో ఇళ్ళు ఉన్నాయో మూడు రోజులు పర్యటించి అక్కడి పరిస్థితులు వీడియోలు, ఫోటోల రూపంలో జగనన్న మోసం అన్న జగనన్న మోసం అనే హాఫ్‌ట్యాగ్‌తో తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఫోటో-ఎస్‌కెహెచ్‌టి-8

రైటప్-ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న జనసేన నాయకులు

ఆర్థికశాస్త్రంలో సాధ్విక బంగారుపతకం

తిరుపతి(విద్య),నవంబర్ 11ప్రభాతవార్త:

శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయం 19,20వ స్నాతకోత్సవం శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ఈ వేడుకల్లో పలువురు విద్యార్థినులకు బంగారుపతకాలు ప్రదానం చేశారు. వారిలో ఆర్థికశాస్త్రం విభాగంలో పట్టాఅందుకున్న సాధ్విక బంగారుపతకాన్ని గవర్నర్ హరిచందన్ ,విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.జమున,రిజిష్ట్రార్ ఆచార్య మమతల నుంచి స్వీకరించారు.

ఘనంగా మౌలానా జయంతి

చిత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త:

కలెక్టరేట్‌లో దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయింతి పురస్కరించుకొని శుక్రవారం మైనార్టీ సంక్షేమ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ హరినారాయణన్ మౌలాలా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటలో పాల్గొన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య భారతదేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి విద్యాశాఖలు పలు సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మేఘస్వరూప్, డిఆర్ఓ రాజశేఖర్, డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ, డిఇఓ విజయేంద్రరావు, బిసీ వెల్ఫేర్ ఆఫీసర్ రబ్బానీభాషా, మైనార్టీ కార్పొరేషన్ ఇడి చిన్నారెడ్డి, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి మూర్తి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి సుబ్రమణ్యం, కలెక్టరేట్ ఎఒ కులశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు

- కారుణ్య నియామకాల కింద 28 మందికి పోస్టింగ్ ఉత్తర్వులు

చిత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త:

కారుణ్య నియామకాల కింద ఉద్యోగాల్లో చేరిన వారు విధి నిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కారుణ్య నియామకాల కింద శుక్రవారం కలెక్టర్ హరినారాయణన్ 28 మందికి నియామక పత్రాలను కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారు వారికి కేటాయించిన శాఖల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. డిఆర్ఓ రాజశేఖర్, కలెక్టరేట్ ఇఒ కులశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు పటిష్ట చర్యలు : కలెక్టర్

చిత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త:

జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఎక్కువ అవకాశాలు వుండటంతో ఆ దిశగా పటిష్ట చర్యలు తీసుకొంటున్నట్లు కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. చిత్తూరు ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఫుడ్ ప్రాసెసింగ్ సెక్రటరీని శుక్రవారం కలెక్టర్ హరినారాయణన్ కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరినారాయణన్ జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు తీసుకొంటున్న చర్యలను ఆయనకు వివరించారు.

ఎమ్మెల్యే బాబుచే గడప గడపకు మన ప్రభుత్వం

బంగారుపాళ్యం, నవంబర్ 11 ప్రభవాతవార్త:

మండలంలోని ఈచినేరుపల్లి సచివాలయ పరిధిలోని తుంబపాళ్యం నందు శుక్రవారం పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్ళి ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం వైఎస్ జగన్ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అలాగే మాజీ సర్పంచ్ రాజేంద్రను వైకాపాలోకి ఆహ్వానిస్తూ ఎమ్మెల్యే ఆయనకు కండువా వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అమరావతమ్మ, జడ్పీటిసీ సోమశేఖర్, వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, వైకాపా నాయకులు కిషోర్‌కుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రఘుపతిరాజు, జగదీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలస్యంగా వెలుగుచూసిన పెయింటర్ ఆత్మహత్య!

చంద్రగిరి, నవంబర్ 11 ప్రభాతవార్త:

స్థానిక పాతపేట, కసాయివీధిలో నివశిస్తూ పెయింటర్‌గా పనిచేస్తున్న ధనంజయులు రాజు (64) రెండు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. కార్వేటి నగరంకు చెందిన ధనంజయులు రాజు చంద్రగిరికి చెందిన మునికుమారిని వివాహం చేసుకున్నారు. రెండేళ్ళ పాటు సజావుగా సాగిన వీరి వైవాహిక జీవితం వివిధ కారణాలతో విడిపోవడానికి దారిసింది. దీంతో దశాబ్ద కాలం క్రితం మునికుమారి బ్రతుకుదెరువుకై కువైట్ వెళ్ళిపోవడంతో మృతుడు ఒంటరిగా వుంటున్నాడు. వయోభారంతో అనారోగ్యానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం ఉదయం ఇంటి నుండి దుర్వాసన వస్తుండటంతో ఇరుగు పొరుగు ఇంటి యజమాని ఆదినారాయణ రెడ్డికి తెలియజేశారు. ఆదినారాయణరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని మృతుడి భౌతికదేహానికి శవపంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చంద్రగిరి, నవంబర్ 11 ప్రభాతవార్త:

విద్యుత్ సరఫరాలో సాంకేతికంగా తలెత్తే సమస్యలను సరిదిద్దేందుకై శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడిఈ శేషాద్రి రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మెరుగైన విద్యుత్ సరఫరా కొరకు మరమత్తులు చేయించి పునరుద్ధరించనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండదు

రేణిగుంట, నవంబరు 11 ప్రభాతవార్త:

శనివారం రేణిగుంట పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏపీఎస్పీడీసీఎల్ ఆపరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. సబ్‌స్టేషన్‌ల్లో మెయింటెనెన్స్, విద్యుత్ లన్ల మరమ్మతులు, విద్యుత్ తీగలకు అడ్డంగా పెరిగిన చెట్ల, కొమ్మల నరకడం కోసం రేణిగుంట పట్టణం, గాజులమండ్యం, తూకివాకం, ఎలమండ్యం, గురవరాజుపల్లి, కరకంబాడి, తూకివాకం సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

మా కుటుంబం ప్రజాసేవకే అంకితం : పవిత్రారెడ్డి

రేణిగుంట, నవంబరు 11 ప్రభాతవార్త:

టుంబం ప్రజాసేవకే అంకితం అని రేణిగుంట మండల వైకాపా శుక్రవారం రేణిగుంట పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను రకు రేణిగుంట మండల వైకాపా ఇన్‌చార్జి బియ్యపు పవిత్రరెడ్డి దారి లేకుండా పడుతున్న కష్టాలను పట్టణ వైకాపా అధ్యక్షుడు యువజన నేతలు అంకిమణి, కిరణ్, సంకేష్‌యాదవ్ తదితరులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళడంతో తక్షణం స్పందించి ఆయన సీసీ రోడ్డు వేయాల్సిందిగా అధికారులు ఆజ్ఞాపించడంతో బియ్యపు పవిత్రరెడ్డి సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. దాదాపు 300 మంది దళితులు నీటి కొళాయిల కోసం ఇబ్బంది పడడాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళడంతో వెంటనే వారికి ఉచితంగా కొళాయి కలెక్షన్ల ఇవ్వాలని ఇచ్చిన ప్రొసిడింగ్ కాగితాలను బియ్యపు పవిత్రరెడ్డి రేణిగుంట సచివాలయంలో దళితులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, రేణిగుంట సర్పంచ్ నాగేషం, పట్టణ వైకాపా అధ్యక్షుడు ప్రభాకర్, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, మండల వైకాపా మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్‌ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం

తిరుపతి (విద్య), నవంబర్ 11 ప్రభాతవార్త :

శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో ఘనంగా విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం నిర్వహించారు. విద్యార్థి సంఘ ప్రారంభోత్సవానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. భువనేశ్వరి దేవి అధ్యక్షత వహించి, అతిథులతో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రారంభించి, తొలి పలుకులు పలుకుతూ గౌరవ అతిథిగా విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం విద్యాధికారి డా. ఎం. భాస్కర్ రెడ్డిని ఆహ్వానించి, కళాశాలలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను గురించి క్షుణ్ణంగా వివరించారు. డాక్టర్ ఎం. ప్రేమావతి మాట్లాడుతూ ప్రపంచ ఆధ్యాత్మిక సంస్థల్లో ప్రముఖమైనదని టిటిడి అని కదలాలి కదిలించాలని అంటూ పిల్లల్లో నూతన ఉత్తేజం నింపారు. పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహదేవమ్మ సంభాషిస్తూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని ప్రణాళికబద్ధంగా ఉంటూ పైకి రావాలని ఏదైనా పని చేసేటప్పుడు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి!

నగరి, నవంబరు 11 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో యువకృష్ణ (23) అనే యువకుడు మృతి చెందిన సంఘటన నగరిపేట సమీపంలో తిరుపతి - చెన్నై జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల మేరకు...విజయపురం మండలం గంగమాంబాపురం చెందిన యువకృష్ణ, కె,జి.కండ్రిగ గ్రామానికి చెందిన వెంకటేష్ (22) ఏర్పేడు వద్ద వున్న ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు. శుక్రవారం పని ముగించుకుని ద్విచక్ర వాహనంలో స్వగ్రామాలకు బయలుదేరారు. నగరి మునిసిపల్ పరిధి నగరిపేట సమీపంలో ముందు వెళుతున్న రోడ్డు రోలర్‌ను ఓవర్ టేక్ చేసే క్రమంలో ద్విచక్ర వాహనం రోడ్డు రోలర్‌ను రాసుకోవడంతో అదుపు తప్పి ఎదురుగా వస్తున్న చెన్నై నుంచి హైదరబాద్ వెళుతున్న కారును ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం తిరుపతికి రిఫర్ చేయగా రుయాలో చికిత్స పొందుతూ యువకృష్ణ మృతి చెందాడు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శక్తి, సామర్థ్యాలు మేల్కొలిపే మార్గం ధ్యానం

నగరి, నవంబరు 11 ప్రభాతవార్త :

శక్తి, సామర్థ్యాలు మేల్కొలిపే మార్గం ధ్యానమని ధ్యాన విద్యార్థి ప్రాజెక్ట్ సమన్వయకర్త డి.నాగరాజు అన్నారు. శుక్రవారం ధ్యాన విద్యార్థి వారోత్సవాల్లో భాగంగా మండలంలోని తడుకుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

-ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతిరూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఇంటి ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తుందని తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. గడప గడపకు - మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పద్మావతీపురంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మావతీపురం గ్రామ సర్పంచ్ గరికపాటి జ్యోతి, ఉప సర్పంచ్ నల్లపరెడ్డి రాజ్యలక్ష్మీ, నల్లపరెడ్డి రవిరెడ్డి, గరికపాటి రాజేంద్ర, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు తిరుమలలో వనభోజనం

తిరుమల,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:

కార్తీకమాసంలో టిటిడి చేపట్టే కార్తీకవనభోజనం మంగళవారం 13వతేదీ తిరుమలలో జరగనుంది. గోగర్భంద్యామ్ సమీపంలోని పార్వేటమండపంలో ఉదయం 11గంటల నుంచి 12గంటల మధ్య శ్రీదేవి భూదేవిసమేతమలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1గంట నుంచి 2గంటలవరకు కార్తీకవన భోజన కార్యక్రమం, అనంతరం ఆలయానికి స్వామివారి ఉత్సవమూర్తులు చేరుకుంటారు. మలయప్ప స్వామి చిన్నగజవాహనంపై, ఉభయదేవేరులు పల్లకిపై పార్వేటమండపం వద్దకు వేంచేపుచేస్తారు.

జ్ఞానప్రద వేంకటేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు

తిరుపతి,నవంబర్ 11 ప్రభాతవార్త:

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కొలువై న జ్ఞానప్రద వేంకటేశ్వర స్వామికి కార్తీక మాసంలో శుక్రవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు ,పూజలు నిర్వహించారు. రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ,అక్కినపల్లి మునికృష్ణయ్యయాదవ్, విజయ కుమార్‌రెడ్డి, ప్రవచనకర్త గరికపాటి రమేష్‌బాబు, సుబ్రమ్యంరెడ్డి, బ్రాహ్మణ కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ జయలక్ష్మి,బాగా శ్రీనివాసులు, సాయి పాల్గొని ప్రత్యేక అభిషేకాలు జరిపించారు. ప్రజలంద ఱికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకోవాలని గోపీనాథరెడ్డి కోరారు.

ఘనంగా ఉప మేయర్ ఛాంబర్‌కు పూజా కార్యక్రమం

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 11, ప్రభాతవార్త :

తిరుపతి నగర పాలక సంస్థ ఉప మేయర్ ముద్ర నారాయణకి తాత్కాలిక నగర పాలక కార్యాలయంలో శుక్రవారంఉదయం ఘనంగా పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎస్‌కె బాబు, ఆంజనేయులు, డి. కుమారి, నగర పాలక సంస్థ అధికారులు అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌలేశ్వర రెడ్డి, హెల్త్ అధికారి డాక్టర్ హరికృష్ణ, మేనేజర్ చిట్టిబాబు, రెవెన్యూ అధికారులు కెఎల్. వర్మ, సేతు మాధవ్, వైఎస్ఆర్‌సిపి తిరుపతి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు బాలిశెట్టి కిషోర్, 22వ డివిజన్ అధ్యక్షుడు మద్దాలి శేఖర్, దొమ్మరాజు, హేమంత్ రాజు, ముద్ర ప్రసాద్, కోటరీ సుభాష్, సుబ్బు రాయల్ పాల్గొన్నారు.

శ్రీ సదాశివుని ఆలయంలో ఫ్లోరింగ్ పనులకు భూమిపూజ

పుత్తూరురూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలో శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఫ్లోరింగ్ పను లకు శుక్రవారం భూమిపూజ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పుత్తూరు పట్టణానికి చెందిన ఆడిటర్ గజేంద్ర, ఉపాధ్యాయులు సోమశేఖర్, ఎల్.జి.రవి మిత్ర బృందం ఆధ్వర్యంలో సుమారు రూ.6 లక్షల రూపాయల వ్యయంతో ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొడగంటి రమేష్‌బాబు, ఆలయ కమిటీ సభ్యులు యమహా రమేష్, విజయలక్ష్మి, సుందరం, మున్సిపల్ చైర్మన్ ఆనంగి హరి, ఆలయ అర్చకులు మురళీధర్ గురుకుల్, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

పుత్తూరురూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:

పుత్తూరు మున్సిపల్ పరిధిలోని చిన్నబ్బనాయుడు కండ్రిగ గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆవరణలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో జ్యోతిపూజ సందర్భంగా ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.అన్నదాన కార్యక్రమం ఉభయదాత కోన్నప్ప గుంట గ్రామానికిచెందిన పాడి రామచంద్రయ్య, విమలమ్మ దంపతులు వీరితో పాటు కుమారుడు మధు, కోడలు అజిత, మనువడు స్వాతిక్, మనువరాలు చాతుర్యాలు వ్యవహరించారు.

చదువుకున్న వ్యక్తి దేశానికి శక్తి : ఎంఈవో

పుత్తూరురూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త:

పుత్తూరు మండల విద్యా కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు,స్వాతంత్ర్య భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకునిజాతీయవిద్యాదినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికిమండలఎంఈవోతిరుమలరాజుఅధ్యక్షత వహించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా రుద్రాభిషేకం

వడమాలపేట, నవంబర్ 11 ప్రభాతవార్త:

స్థానిక భవానీశంకర్ దేవాలయంలో నవ వార్షిక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహాశివునికి శాస్త్రోక్తంగా రుద్రాభిషేకం నిర్వ హించారు. రుద్ర గమకాలు పటిస్తూ విశేష ద్రవ్యాలు, పంచముఖ బిల్వ పత్రాలతో స్వామివారిని అభిషేకిస్తూ రుద్రాభిషేకం నిర్వహిం చారు.

చదువుకున్న వ్యక్తి దేశానికి శక్తి

వడమాలపేట, నవంబర్ 11 ప్రభాతవార్త:

చదువుకున్న వ్యక్తి దేశానికి శక్తి అని జీహెచ్ పురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకమరాజు పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతిని నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేవీబీ పురం...శ్రీకాళహస్తి రోడ్డు బాగు చేయండి!

కేవీబీ పురం, నవంబర్ 11 ప్రభాతవార్త:

పిచ్చాటూరు-శ్రీకాళహస్తి వయా రాగిగుంట, మిద్దికండ

వినియోగదారుల సామూహిక ఆనందం కోసం

– సీఎన్జీసెగ్మెంట్‌లోకి టయోటా కిర్లోస్కర్‌మోటార్స్

తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్త:

వినియోగదారులకు అందరికీ సామూహిక ఆనందాన్ని అందించే దిశగా టయోటా కిర్లోస్కర్ మోటార్స్ సిఎన్జీసెగ్మెంట్‌లోకి ప్రవేశించిందని ఆ సంస్థ తెలిపింది. ఆ సంస్థ వినియోగదారుల అవసరాలు, సంతృప్తికనుగుణంగా టయోటా కిర్లోస్కర్ మోటార్స్ టయోటా గ్లాంజస్, అర్బన్‌క్రూయిజర్ హైరైడర్ లైనప్ రెండింటిలోనూ వినియోగదారులు ఎంచుకోవడానికి మరిన్ని మోడళ్ళను అందిస్తోందన్నారు. వినియోగదారులు సులభంగా ఎంచుకోవడానికి వీలుగా ఎకోఫ్రెండ్లీ, చవకైన ఎంపికలను అందిస్తోంది. వినియోగదారుల శ్రేయస్సు, ఆకాంక్షలకు అనుగుణంగా వాహనాలను అందిస్తోందని టికెఎం సేల్స్,స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ ఉపాధ్యక్షుడు అతుల్‌సూద్ తెలిపారు.

ఆలయ అభివృద్ధి యాత్రీకులకు వసతికే ప్రాముఖ్యత

–మంత్రి పెద్దిరెడ్డికి మాస్టర్‌ప్లాన్ నివేదన

చౌడేపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త :

శక్తిక్షేత్రం బోయకొండ అభివృద్ధి, అశేష యాత్రీకుల వసతులకే ప్రాముఖ్యత ఇవ్వాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధర్మకర్తల మండలికి సూచించారు. విశ్వమాత బోయకొండ గంగమ్మ ఆలయ అభివృద్ధిపై ఇటీవల అంతర్జాతీయ మాస్టర్‌ప్లాన్ దిగ్గజం సిబిఆర్‌ఇచే రూపొందించబడ్డ నమూనాలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఆలయ ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ఇఓ చంద్రమౌళిలు నివేదించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు వచ్చాయనీ, రాబోయే 30యేళ్ళను దృష్టిలో వుంచుకొని యాత్రీలకు అన్ని వసతులు సమకూర్చుతున్నామని మండలి సభ్యులు మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం పనులు చేపట్టాలని ఛేర్మన్, అధికారులకు ఆయన సూచించారు. అభివృద్ధి, భక్తుల వసతుల్లో రాజీ పడరాదని ఆయన వారిని ఆదేశించినట్లు ఛేర్మన్ మిద్దింటి తెలిపారు. రాష్ట్ర ఎండార్‌ఇజిఎస్ కౌన్సిల్ సభ్యుడు ముత్యంశెట్టి విశ్వనాథం, మండలి సభ్యులు రమేష్‌నారాయణరెడ్డి, పూర్ణిమారాయల్ మోహన్, శ్రావణిభానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి దోపిడీ ముఠా సభ్యులకు వైకాపాకు ఎలాంటి సంబంధం లేదు - ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్

– దుష్ప్రచారాలు చేస్తే తిప్పికొడతాం ..

కుప్పం, నవంబర్ 11 ప్రభాతవార్త :

తిరుపతిలో హైదరాబాదుకు చెందిన వ్యక్తిని దోపిడీ చేసి 32లక్షలు దోచుకున్న ముఠా సభ్యులకు వైకాపా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దోపిడీ కేసులో ఎ1గా ఉన్న కృష్ణమూర్తి, అతని అనుచరులు కొందరు వైకాపా వారని కీలక నేత అనుచరులని కొన్ని పత్రికలు (వార్తకాదు), ఛానళ్లలో చూపించారని అయితే కృష్ణమూర్తి, అతని అనుచరులకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కృష్ణమూర్తి వైకాపాకు చెందినవాడు కాదన్నారు. అతనితో పార్టీకి సంబంధాలు ఉన్నాయని పేర్కొనడం అవివేకమని పేర్కొన్నారు. ఎవరైనా తప్పు చేస్తే చట్టం తనపని తాను చేసుకునేలా తాము నడుచుకుంటున్నామని చివరకు తమ పార్టీ నేతలు, కార్యకర్తలు అయినా ఉపేక్షించేది లేదన్నారు. శాంతిపురం మండల వైస్ ఎంపిపి భర్త రమేష్ అనే వ్యక్తిపై సైతం విచారణ జరుగుతున్న నేపథ్యంలో అతనికి పార్టీ తరపున షోకాజ్ నోటీసు పంపుతున్నామన్నారు. ఒకవేళ అతని ప్రమేయం ఉంటే అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామన్నారు. వైకాపా సిద్ధాంతాలు, నీతి, నిజాయితీతో పనిచేసే పార్టీ అన్నారు. ఎవరైనా పార్టీ పేరు వాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.తప్పుడు పనులు చేసే వారిని పార్టీలో ఒక్క క్షణం కూడా ఉంచరాదని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించి ఉన్నారన్నారు. అనవసరంగా తమ పార్టీపై దుష్ప్రచారాలు చేస్తే తిప్పికొడతామన్నారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, ఎంపిపిలు అశ్విని, వరలక్ష్మి, జడ్పీటిసిలు ఎడిఎస్ శరవణ, కృష్ణమూర్తి, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పత్రాల మునిరత్నం, కౌన్సిలర్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో రైళ్ల స్టాపింగ్‌కై కేంద్రమంత్రికి చంద్రబాబు లేఖ

కుప్పం, నవంబర్ 11 ప్రభాతవార్త :

కుప్పంలో నూతనంగా ప్రారంభించిన వందేభారత్ రైళ్లకు స్టాపింగ్ ఇవ్వాలని కోరుతూ శుక్రవారం తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు కేంద్ర రైల్వేశాఖ మంత్రి వైష్ణవి అశ్విన్‌కు లేఖ రాశారు. దీంతో పాటు కుప్పంలో షిర్డీ ఎక్స్‌ప్రెస్, పాండిచ్చేరి –దాదర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు సైతం స్టాపింగ్ ఇవ్వాలని కోరారు. కుప్పం కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల్లో ఉన్న నేపథ్యంలో ఇక్కడ ప్రజల రాకపోకలు అధికంగా ఉంటాయని అలాగే ఈ ప్రాంతంలో కళాశాలలు, ద్రవిడ వర్సిటీ ఉన్న నేపథ్యంలో విద్యార్థులు వివిధ ప్రాంతాలనుంచి వస్తుంటారన్నారు. స్థానిక ప్రజలు, రైతులకు ఉపయుక్తకరంగా ఈ రైళ్లను కుప్పంలో స్టాపింగ్ ఇవ్వాలని లేఖలో కోరారు. రైల్వే మంత్రికి చంద్రబాబు రాసిన లేఖను శుక్రవారం రైల్వే ఉన్నతాధికారికి కుప్పంలో తెదేపా నేతలు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్రనేత గోపీనాథ్, నేతలు రాజ్‌కుమార్, డా॥ వెంకటేష్, మంజునాథ్, ఆర్కుగం,త్రిలోక్, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, జాకీర్, రవినాయక్, రవి, లక్ష్మీపతి, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయ ఇఓగా వెంకటేష్ నియామకం

కాణిపాకం, నవంబర్ 11 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారిగా ఎ.వెంకటేష్‌ను నియమిస్తూ రాష్ట్ర దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం కడప ఆర్‌అండ్‌బి శాఖలో స్పెషల్ డిప్యుటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేషును కాణిపాకం ఆలయ ఇఓగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల రోజుల క్రితం ఇఓగా విధులు నిర్వహిస్తున్న ఎంవి సురేష్‌బాబును ప్రభుత్వం అకస్మికంగా బదిలీ చేస్తూ ఆయన స్థానంలో కర్నూలు దేవాదాయశాఖ డిప్యుటీ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న రాణా ప్రతాప్‌ను ఇన్‌ఛార్జీ ఇఓగా దేవాదాయ శాఖ అధికారులు నియమించారు. ఈ మేరకు ప్రస్తుతం రెగ్యులర్ ఇఓగా వెంకటేష్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన కాణిపాకం ఆలయ ఇఓగా పని చేస్తూ ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఇక్కడి నుండి బదిలీ అయ్యారు. ఆలయ ఇఓగా నియమితులైన వెంకటేష్ రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది.

అడుగేస్తే అడుసు.. అగడరని అలుసు

కోట,అక్టోబరు 11 ప్రభాతవార్త :

కోట మండలం చెందోడు, గూడలి గ్రామ పంచాయతీలోని ప్రకాశంలోకాలనీళ్ల రోడ్లు పరమ అధ్వాన్నంగా ఉన్నాయి. చెందోడులో వడ్డి పాళెం వేళ్లిరోడ్డు మలుపు వద్ద కనీసం నడిచేందుకు కూడా వీలులేనివిధంగా అధ్వానంగా తయారైనది.దీంతో తెలిపాటి వర్షం వచ్చినా ఆములుపు వద్ద వర్షపునీరు బరదనీరుగా మారి పోయి ప్రజలుకు అ సౌకర్యంగా ఉంది. వందలాదిమంది ప్రజలు ఈ రోడ్డును రాకపోకలు సాగిస్తున్నారు. ఆమరికి నీరే తోక్కుంటూ ఇళ్లల్లోకిరావాల్సిన పరిస్థితి ఏర్పండిదని ప్రజలు ఆరోపిస్తున్నారు.గ్రామ సర్పంచ్ , అధికారులు చోరవ తీసుకొని ఈ మలుపు వద్ద నీళ్లు నిల్వకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.మరి ప్రధానంగా నీళ్లు నిల్వ ఉంటునందున్న దోమలు అక్కడే ఉత్పత్తి మరి ప్రజలు ఇళ్లల్లోకి జోరబడి కుట్టుతున్నాయి.అదే క్రమంలో మేజర్ పంచాయతీలోని కోటలో రోడ్ల తోలికపాటే వర్షంకు రోడ్లుపైనే వర్షం నీళ్లు ప్రవహిస్తున్నాయి. దివంగతనేత నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి విగ్రహం వద్ద పరిస్థితి మరింత దారణంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆర్‌అండ్‌బి అధికారులు తెలిసినా ఏమాత్రం పట్టించుకొవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రకాశం కాలనీలో కూడా రోడ్డు పైనే వర్షపు నీళ్లు నిలబడిపోతున్నాయిని ఆకాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌అండ్‌అబి, అధికారులు, ఇటు ఆయా గ్రామాల పంచాయతీల అధికారులు చోరవ తీసుకుని యుద్ధాప్రాతిపధకపై రోడ్లను మర్మమతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కాణిపాకంలో ఘనంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

కాణిపాకం, నవంబర్ 11 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో శుక్రవారం పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. భక్తులు, రైతులు పాడి పంటలు పండించి రాష్ట్రం సశ్యశ్యామలంగా వుండాలని భక్తుల అభిష్టాలు నేరవేరి వారి కోరికలు సిద్ధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ మేరకు మూడు రోజుల పాటు జరిగే ప్రవిత్రోత్సవాలు శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు సాయంత్రం 4 గంటలకు ఆలయంలో అర్చకులు విఘ్నేశ్వర పూజ, మృత్యంగ్రహణం, వాస్తు శాంతి, అంకురార్పణ, రక్షాబంధనం, కలశస్థాపన, మొదటి కాలపు పూజ, మండలేశ్వర ప్రతిష్ట, గంధపవిత్రం, అమంత్రణ పవిత్రం, సమర్పణ, లఘుపూర్ణాహుతి, నైవేద్యం, నీరాజన మంత్రపుష్పంలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఇఓ రాణాప్రతాప్, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, అధికారులు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

నేతినే వాడాలి...ధర పెంపుకు పరిశీలన

శ్రీకాళహస్తి,నవంబర్ 11 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వచ్ఛమైన నేతి దీపాలనే వెలిగించాలని నాణ్యత లేని నేతిని ఉపయోగిస్తే, విక్రయిస్తే చర్యలు తీసుకొనుటకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలిస్తున్నారు. తేరువీధిలోని ఇద్దరు వ్యాపారులు నకిలి మడ్డినూనెను కారు చౌకగా విక్రయించటం ప్రారంభించారు. ఒక నేతి డబ్బాగా భావిస్తున్న నకిలి నూనె రూ.6.50లకు అందిచటంతో వ్యాపారులు ఆకర్షితులయ్యారు.ఈ అంశం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అమలు

నాయుడుపేట, నవంబర్ 11 ప్రభాతవార్త :

పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతాయని నూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన నాయుడుపేట పట్టణంలోని 11వ వార్డు వెల్‌కంసెంటర్, ముస్లిం వీధి, పెద్దదర్గావీధి ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. జోరువాన కురుస్తున్నప్పటికీ ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొనసాగించారు. వర్షంలోనూ ప్రజలు ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సంజీవయ్య ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు ప్రజలకు అందించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనాఉంటేతెలియజేయాలని,ఎప్పటికప్పుడుసమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో జగనన్నను ఆదరించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సచివాలయ వ్యవస్థ కారణంగా ప్రజలకు చేరువలో ప్రభుత్వ పాలన వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ ఛైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు దారా రవి, నాగార్జున నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవరెడ్డి, కట్టా వెంకటరమణారెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, కటకం జయరామయ్య, హరిరెడ్డి, పాపాడి చంద్రశేఖర్‌రెడ్డి, లాయర్ కుమా ర్, చేవూరు చెంగయ్య, భావన్, రాహుల్, గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అంగరంగ వైభవంగా ముక్కోటి రథోత్సవం

చంద్రగిరి, నవంబర్ 11 ప్రభాతవార్త:

స్వర్ణముఖీనదీతీరాన వెలసియున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి ముక్కోటి ఉత్సవాలలో శుక్రవారం ఉదయం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి ముక్కోటి ఉత్సవాలను ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం స్వామి ఉదయం ఆనందవళ్ళీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారికి అభిషేకం, విశేష అలంకరణ, భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు. ఉదయం 8 గంటలకు శ్రీఆనందవళ్ళీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను విశేష అలంకరణతో రథంపై అధిష్టించగాభక్తులశివనామస్మరణలనడుమరథోత్సవంవైభవంగాసాగింది.రాత్రి 7 గంటలకు ఆదిదంపతులు కామదేనువు వాహనంపై అధిష్టించి ఆలయ మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం, వీడ్కోలు

రేణిగుంట, నవంబర్ 11 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్‌కు రేణిగుంట విమానాశ్రయంలో శుక్రవారం ఘన స్వాగతం లభించింది. శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొనడానికి రేణిగుంట చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి, అడిషనల్ ఎస్పీ కులశేఖర్, శ్రీకాళహస్తిఆర్డీవోరామారావు,గూడూరుఆర్డీవోకిరణ్‌కుమార్, ఎయిర్‌పోర్టు సీఈవో రాజశేఖర్‌రెడ్డి, పద్మావతి యూనివర్సిటీప్రొఫెసర్లుశిరీష,శారదతదితరులుస్వాగతంపలికినవారిలోఉన్నారు. కార్యక్రమంలో అనంతరం తిరుగుప్రయాణంలోపలువురుఅధికారులు వీడ్కోలు పలుకుతుండగా బయలుదేరి వెళ్లారు.

బస్సులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపండి!

–డి.ఎం,ఎఫ్.ఎంలకు డిపిటిఓ ఆదేశం

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 11 ప్రభాతవార్త:

ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్న నేపథ్యంలో విధులు నిర్వహించే డ్రైవర్లకు బస్సులు అప్పచెప్పే ముందు బస్సులను క్షుణ్ణంగా తనిఖీ చేసి,అన్నీ సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తరువాత డిపో నుండి బయటకు పంపాలని ఏపిఎస్‌ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి(డిపిటిఓ) 16 డిపోల మేనేజర్లు,మెకానికల్ ఫోరమన్‌లను ఆదేశించారు.విజయవాడ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన రెండు బృందాలు ఈనెల 9,10 తేదీలలో స్థానిక మంగళం డిపో,అలాగే కుప్పం డిపోలలో సాంకేతిక తనిఖీ చేసి ఒక నివేదిక తయారు చేయడం జరిగింది.ఈ నివేదికలపై శుక్రవారం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో చీఫ్ మెకానికల్ ఇంజనీర్ విజయరత్నం(విజయవాడ),డిపిటిఓ చెంగల్‌రెడ్డి, చిత్తూరు జిల్లా డిపిటిఓ జితేంద్రనాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో తిరుపతి, చిత్తూరు జిల్లాల డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్లు,అకౌంట్స్ మరియు పర్సనల్ ఆఫీసర్లు,16 డిపోలకు చెందిన మేనేజర్లు,మెయింటెనెన్స్ ఇన్‌ఛార్జులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిపిటిఓ చెంగల్‌రెడ్డి మాట్లాడుతూ బస్సుల కండిషన్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని, వర్షాకాల నేపథ్యంలో ప్రతి బస్సుకు వైఫర్‌లు సక్రమంగా పని చేస్తున్నాయా లేవా అన్న విషయం మరవకూడదన్నారు.వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,హెడ్ లైట్స్ విషయం,టైర్ల బోల్టులు బిగుతుగా ఉండేలా చూసుకోవడం,తదితర వాటి గురించి జాగ్రత్తలు పాటించాలని మెకానికల్ ఫోరమన్‌లకు,డ్రైవర్లకు తగు సూచనలు చేశారు.

కపిలేశ్వర ఆలయంలో...నేటినుంచి రుద్రయాగం

–ముగిసిన చండీయాగం

తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్త:

కార్తీకమాసం విశేషపూజలు, హోమాల్లో భాగంగా శనివారం నుంచి కపిలేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు రుద్రయాగం నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం వేదుకగా చండీయాగాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఉదయం 11గంటలకు చండీహోమం మహాపూర్ణాహుతి,కలశ ఉద్వాసన,మహాభిషేకం, అమ్మవారి ఉత్సవర్లకు కళశాభిషేకంతో ముగిసింది. శనివారం నుంచి పదిరోజులు 22వతేదీ వరకు కపిలేశ్వరస్వామి రుద్రయాగం జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఎఇఓ శ్రీనివాసులు, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. నేడు ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం వరకు లక్షబిల్వార్చన జరగనుంది.

ఒకే రాష్ట్రం ఒకే రాజధాని

తిరుపతి,నవంబర్ 11 ప్రభాతవార్త:



దేశంలోనేగాక అంతర్జాతీయంగా ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో పేరుందని, విభజన రాష్ట్రం తరువాత ఏర్పాటైన నవ్యాంధ్రకు రాజధానిగా అమరావతిని తీర్చిదిద్ది,అన్ని హంగులు తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిందని తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ అన్నారు. రాష్ట్రానికి అమరావతి ఒకటే రాజధాని అని, దాన్ని కాపాడుకోవడానికి తెలుగుప్రజలంతా కలసి రావాలని ఆమె కోరారు. ఒకే రాజధాని, ఒకేరాష్ట్రం నినాదంతో శుక్రవారం ఉదయం నగరపాలకసంస్థ కార్యాలయం సమీపంలోని కూడలిలో టిడిపి నేతలు భారీ ప్రదర్శన చేపట్టారు. తెలుగుదేశం రాష్ట్రస్థాయి, జిల్లా, నగర కమిటీ నాయకులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్ కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలని, ఐదుకోట్ల ప్రజల ఆత్మాభిమానం కాపాడాలని, అమరావతి ఏకైక రాజధాని అని నినదించారు.

తిరుపతి నగరంలో పచ్చదనం పెంచి...

ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి

– ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన కమిషనర్ అనుపమ అంజలి

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 11, ప్రభాతవార్త :

తిరుపతి నగరంలో పచ్చదనం పెంచి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని అన్నమయ్య మార్గ్, లక్ష్మిపురం కూడలి, ఎయిర్ బైపాస్ రోడ్డు, మహిళా యూనివర్సిటీ రోడ్డు, రాళ్ళపల్లి కూడలి తదితర ప్రాంతాల్లో గ్రీనరీని ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రీన్ సిటీ ఛాలెంజ్‌లో భాగంగా నగరంలో వీలున్న ప్రతి చోట మొక్కలు పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే అన్ని డివైడర్ల మధ్యలో, కూడళ్లలో రంగురంగుల పూలమొక్కలు నాటాలన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు సంజయ్‌కుమార్, దేవిక తదితరులు ఉన్నారు.

సింగిల్‌విండో సొంత భవనం.. రైతులకుఉపయోగకరం

శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తి మండలంలోని కాపుగున్నేరి ప్రాథమికి వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనాన్ని శుక్రవారం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రారంభించారు. సుమారు 40 సంవత్సరాలుగా అద్దె భవనాల్లో సహకార పరపతి సంఘం కార్యాలయం నిర్వహించే వారు.రైతులకు ఉపయోగకరంగా ఉండే సింగిల్ విండో కార్యాలయం నేడు రైతుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయని వివరించారు.కార్యాక్రమాలకు అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూధరెడ్డి సారధ్యంలో రూపకల్పన చేసారు. మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలు సింగిల్ విండో కార్యాలయాన్ని అద్దె భవనాల్లో నిర్వహించే వారు. ఎంవిఐ కార్యాలయం ఇక్కడ నిర్వహించే వారు.ఆ కార్యాలయానికి సొంత భవనాలు రాగా ఆ భవనాలను సింగిల్ విండోలకు అప్పగించటానికి మధుసూధనరెడ్డి చొరవతో సాధ్యమైందన్నారు. *రైతుల సంక్షేమమే జగనన్న లక్ష్యం:* రైతుల సంక్షేమమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. సింగిల్ విండో భవనాలను ప్రారభించిన ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి వ్యవసాయ ప్రధాన ప్రాంతం అన్నారు.ఇక్కడి రైతులకు సింగిల్ విండోల ద్వారా అందించాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు.నేడు జగనన్న రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి సకల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.అంతేకాక రైతులను ఆదుకొనుటకు సబ్సిడీలపై విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాల్లో సింగిల్ విండో అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూధనరెడ్డి, మార్కెటింగ్ కమిటి మాజీ చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి,వడ్ల తాంగాళ్ బాలాజి ప్రసాద్‌రెడ్డి,గోపి,రమేష్ తదితరులు పాల్గొన్నారు

వైఎస్సార్ స్మృతివనం అభివృద్ధికి సహకరించాలి : కట్టా

నాయుడుపేట రూరల్, నవంబర్ 11 ప్రభాతవార్త :

నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ ప్రాంతంలో నిర్మిస్తున్న వైఎస్సార్ స్మృతివనంను జిల్లాలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి సహకారం అందించాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తిలను వారి నివాసాల్లో వారిని కలిసి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్‌రెడ్డి కోరారు. తిరుపతిలోని మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ గురుమూర్తి నివాసాల్లో వారిని కట్టా సుధాకర్‌రెడ్డి వైఎస్సార్ స్మృతివనం రూపొందిస్తున్న ప్రణాళికను వారికి వివరించారు. వైఎస్సార్ ఏర్పాటు చేసిన సెజ్ అంతర్జాతీయ గుర్తింపు పొందడంతో పాటు వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు. అలాంటి ప్రాంతంలో నిర్మిస్తున్న వైఎస్సార్ స్మృతివనం నిర్మాణానికి మంత్రి, ఎంపీల సహకారంతో పాటు ఆర్థిక వనతులు సమకూర్చాలని వారిని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు సుధాకర్‌రెడ్డి తెలిపారు. అలాగే ఎంపీ గురుమూర్తి ఎంపీ నిధుల నుంచి వైఎస్సార్ స్మృతివనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీనితో మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ గురుమూర్తిలకు సుధాకర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట నాయుడుపేట మాజీ వైస్‌ఎంపీపీనల్లుకస్తూరయ్య, ఓజిలి మాజీజడ్పీటీసీ సభ్యులు ముమ్మడి సుబ